
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
మంగళవారం | 5 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 5



## కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రాష్ట్రాల నికర రుణ పరిమితి వివరాలేంటి..?



- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రాష్ట్రాల నికర రుణ పరిమితి, గత ఐదేళ్లలో వాస్తవ రుణాల వివరాలేంటి అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా.. సోమవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. ఆఫ్-బడ్జెట్ రుణాలను సర్దుబాటు చేసేందుకు ప్రత్యేక యంత్రాంగ ఏర్పాటు వివరాలను కోరారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ

మిగతా 2 లో...



2 లో..

## కల్తీ ఆహారం తిని...
# 42 మంది విద్యార్థినిలకు అస్వస్థత

- వైద్యం అందించి, సొంత వాహనాలలో పిల్లలను ఆసుపత్రికి చేర్చిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి.
- మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించిన సబ్ కలెక్టర్.
- సకాలంలో స్పందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పిన ప్రాణ నష్టం.





## మాదకద్రవ్యాలు, పోక్సో కేసుల్లో
# విచారణ వేగవంతం

- రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన చర్యలు
- సేఫ్టీ అండ్ సెక్యూరిటీ దృష్టిలో పెట్టుకొని సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత
- నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.సోమవారం పోలీస్ వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల్లో దర్యాప్తు,విచారణ స్థితిగతులు,పెండింగ్ కేసుల పురోగతిపై పోలీస్ కమిషనర్ సమీక్ష జరిపారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో వైరా,కల్లూరు డివిజన్ పరిధిలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ

మిగతా 2 లో...

## స్వాతంత్ర్య వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్ష



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగేలా ప్రతి విభాగం తమకు కేటాయించిన విధులను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శాఖ నుంచి ప్రశంసాపత్రాల పంపిణీ కోసం నిర్దిష్టమైన సంఖ్యలో మాత్రమే దరఖాస్తులు రావాలని కలెక్టర్ సూచించారు. ప్రశంసా పత్రాలు నిజంగా పనిచేసే సిబ్బందికి దక్కేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ

మిగతా 2 లో...

## ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ప్రజావాణి కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య స్వయంగా పర్యవేక్షించారు. ప్రజల నుంచి సమస్యలను స్వీకరించి, తక్షణమే స్పందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.బల్లేపల్లి జోన్,పాత మున్సిపల్,కొత్త మున్సిపల్ కార్యాలయం లో ప్రజావాణి,మిగిలిన అన్ని డివిజన్లు ఈ కార్యక్రమాల్లో వార్డ్ ఆఫీసర్లు, ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ అధికారులు, సానిటేషన్ ఇన్ స్పెక్టర్లు పాల్గొన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను కమిషనర్ ప్రత్యక్షంగా స్వీకరించి,వాటిపై సంబంధిత శాఖలకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు.మూడు కార్యాలయాల నుండి మొత్తం 40 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిని సంబంధిత శాఖలకు అప్పగించి, పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, పౌరుల సమస్యలను

మిగతా 2 లో...

## స్వాతంత్ర్య వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి... )

పెరేడ్ గ్రౌండ్లో వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు.జిల్లాలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై అన్ని శాఖల నుంచి బ్రీఫ్ నోట్స్ తెప్పించుకొని ముఖ్య అతిథి సందేశం తయారు చేయాలని జిల్లా పౌర సంబంధాల అధికారినీ ఆదేశించారు.జాతీయ పతాకా విష్కరణ, గౌరవ వందనం, పెరేడ్ వంటి కార్యక్రమాలకు అవసరమైన ఏర్పాట్లను పోలీస్ శాఖ అధికారులు చేయాలని అన్నారు.విధుల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ కోసం ప్రతి పాదనలు ఆగస్టు 12 నాటికి అందించాలని అన్నారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో స్టాల్స్ వినూత్నంగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం లను హైలైట్ చేసే విధంగా స్టాల్స్ ఉండాలని అన్నారు. ఆర్డీవో, ఆర్ అండ్ బీ, మున్సిపల్ శాఖ అధికారులు సమన్వయంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు.25 నుంచి 30 నిమిషాల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉండేలా ప్లాన్ చేయాలని అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వాన పత్రికలను ప్రోటోకాల్ ప్రకారం తయారు చేసి పంపాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వారికి,కుటుంబాలకు తప్పనిసరిగా ఆహ్వాన పత్రాలు పంపాలని అదనపు కలెక్టర్ డి.ఆర్.ఓ. కు తెలిపారు.ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రాష్ట్రాల నికర రుణ పరిమితి వివరాలేంటి..?

(మొదటి పేజీ తరువాయి... )

సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు.ఆర్థిక సంఘం సిఫార్సుల ఆధారంగా.. అన్ని రాష్ట్రాల వార్షిక నికర రుణ పరిమితి ఎన్బిసి స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి జిఎస్ డి పి లో ఒక శాతంగా నిర్ణయించినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి తెలిపారు. కోవిడ్ –19 తర్వాత 2020–21 ఆర్థిక సంవత్సరానికి.. రాష్ట్రాల రుణ పరిమితిని రెండు శాతం పెంచినట్లు పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్ బీ ఐ మార్గదర్శకాల మేరకు రుణాల కేటాయింపు ఉంటుందని తెలిపారు.స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి ( జిఎస్ డిపి )లో రాష్ట్రాల వార్షిక నికర రుణ పరిమితి ఎన్బిసి 2020–21 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలవారీగా వివరాలు తెలుపుతూ తెలంగాణకు 30, 102 కోట్లు,గత ఐదేళ్లలో అన్ని రాష్ట్రాల వాస్తవ బహిరంగ మార్కెట్ వివరాలు పేర్కొంటూ..2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి 56,209 కోట్లు, ఆఫ్ బడ్జెట్ రుణాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి 2,697 కోట్ల కేటాయింపులు జరిగినట్లు వివరించారు.

## ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి... )

ప్రత్యక్షంగా విని,వెంటనే స్పందించడమే మా ప్రధాన లక్ష్యం. ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలతో నేరుగా కలుసుకునే అవకాశాన్ని ప్రజావాణి కార్యక్రమం అందించడమే కాకుండా,సమస్యలపై వేగంగా స్పందించే పాలనా విధానానికి ఇదే నిదర్శనమని కమిషనర్ అన్నారు.

## నిరుపేద కుటుంబనికి అండగా తుమ్మల యుగంధర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం పట్టణం ముస ్తఫా నగ ర్ వాస్తవ్యులు కొంగర సైదేశ్వర్ అ నారోగ ్యంతో ఆసుపత్రిలో చేరగా కుటుంబ సభ్యులు వైద్యసహాయం కొరకు యువ నాయకులు డా తుమ్మల యుగంధర్ ని సంప్రదించగా,వెంటనే స్పందించి హాస్పిటల్ డాక్టర్లతో మాట్లాడి వైద్య ఖర్చుల నిమిత్తం వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి తెలియ చేయగా తుమ్మల నాగేశ్వరరావు ద్వారా విడుదలైన 4,50,000 ఎల్ ఓ సి నీ కొంగర సైదేశ్వర్ కుటుంబ సభ్యులకు అందించిన తుమ్మల యుగంధర్ వైద్య ఖర్చులు నిమిత్తం ఎల్ఓసి 4,50,00 అందించినందుకు కొంగర సైదేశ్వర్ కుటుంబ సభ్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,తుమ్మల యుగంధర్ కి ధన్యవాదాలు తెలియజేశారు.

# కల్తీ ఆహారం తిని 42 మంది విద్యార్థినిలకు అస్వస్థత

**కల్లూరు ఆగస్టు04(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేలల్లో జీతాలు ఇస్తూ,నిరుపేద గిరిజన కుటుంబాలలో చదువులతో వెలుగులు నింపేందుకు ఐటిడిఏ పరిధిలోని కల్లూరు మున్సిపాలిటీ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు కల్తీ ఆహారం తిని ఆసుపత్రి పాలైన ఘటన కల్లూరులో సోమవారం చోటు చేసుకుంది. పట్టణంలోని ఎన్ ఎస్ పి లో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో వార్డెన్ నిర్లక్ష్యానికి నిదర్శనం గా మారి అల్పాహారాన్ని గా కిచిడి తిన్న42 మంది విద్యార్థినిలు తీవ్ర కడుపునొప్పి, వాంతులు, విరోచనాల తో అస్వస్థ కు గురై కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం మాంసాహారమైన చికెన్ సరిగా ఉడకపోవటం, అన్నం పలుకులుగా ఉండటం, వంటివి చోటుచేసుకుని దానికి తోడుగా సోమవారం ఉదయం కిచిడి రూపంలో అల్పాహారం తిన్న విద్యార్థులు కడుపునొప్పితో తాళలేక కడుపుబ్బరంగా వాంతులు రూపాన అనేక ఇబ్బందులు పడుతున్నారు . విషయం తెలుసుకున్న స్థానిక శాసన సత్తుపల్లి సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చిన్నారులను తమ స్వంత వాహనాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి స్వయంగా వైద్య సేవలు అందించారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నవ్య కాంత్, డాక్టర్ రమేష్, డాక్టర్ వినీత్ లు విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించారు. ఇట్టి విషయం స్థానికులు సమాచారం ద్వారా తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని విద్యార్థులను వృత్తి పరంగా వైద్యురాలు కావడంతో విద్యార్థులను ప్రతి ఒక్కొక్కరిని క్షుణ్ణంగా పరిశీలించి ఆరోగ్యానికి ప్రాణహాని లేదు అని దగ్గర ఉన్న సేవలు అందించి డాక్టర్లకు పలు సూచనలు అందించారు. అనంతరం కల్లూరు ఆశ్రమ పాఠశాలలోని వసతులను పరిశీలించారు.వంటశాల అపరిశుభ్రంగా ఉన్నాయని గదులు శుభ్రత లోపించిందని విధిని ర్వహణలో విధులు పట్ల నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించిన వార్డెన్ సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులు ఉదయం తినే ఆహారం మొదలుకొని రాత్రి వేళలో పడుకునేంత వరకు తగు జాగ్రత్తలుగా చేపట్టవలసిన వార్డెన్ నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించడం చాలా బాధాకరం అట్టి వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, తల్లిదండ్రులు భరోసా ఇచ్చారు. తమ పిల్లలను ఉన్నత స్థాయి చదువులు చదివించాలని దృఢ సంకల్పంతో ఆశ్రమ పాఠశాలకు పంపిస్తూ ఉంటే ఆరోగ్యం చదువులు పట్ల శ్రద్ధగా ఉండవలసి నా వార్డెన్ నిర్లక్ష్యంగా విధులు పట్ల అశ్రద్ధగా ఉండటం పై అసహన వ్యక్తం చేశారు.వంట గదులను పిల్లల గదులను పరిశీలించి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పాఠశాల స్టోర్ రూమ్ లో స్టాకు రిజిస్టర్ మెనూ పరిశీలించి. 91 మంది విద్యార్థులకు సరిపడా ఆహార నిల్వలను ఉండవలసిన ప్రాంతంలో ఇంత తక్కువగా ఆహార పదార్థాలను ఉంచటం పై పలు అనుమానాలను వ్యక్తం చేశారు.తగు మోతాదులో లేని సరుకులను పిల్లల పట్ల అశ్రద్ధగా ఇంత నిర్లక్ష్యంగా వహిస్తున్న వార్డెన్ ను వెంటనే కఠిన చర్యలు తీసుకున్న దిశగా డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి ,కి ఆదేశించారు. ప్రభుత్వ అధికారులు: కల్లూరు డివిజన్ కార్యాలయానికి నూతన సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అజయ్ యాదవ్ ఆశ్రమ విద్యార్థులను కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యాన్ని అందించాలని ఉన్నత స్థాయి అధికారులకు ఆదేశాలను జారీ చేశారు.

## మాదకద్రవ్యాలు, పొక్సో కేసుల్లో విచారణ వేగవంతం

(మొదటి పేజీ తరువాయి... )

చర్యలను చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా ఎక్కడైనా వాహనం బ్రేక్డౌన్ అయినప్పుడు పక్కన రాళ్లు చెట్టుకొమ్మలు పెడుతున్నారని,రాత్రి సమయాలలో అవి కనపడక ఆగి ఉన్న వాహనాలను ఢీ కొట్టడంతో ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది కాబట్టి ముందస్తు రోడ్ల పై వాహనాలు అపకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అతివేగం,నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్ చేయడం ప్రమాదానికి కారణమని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో డ్రంకన్ అండ్ డ్రవ్ తనిఖీ ముమ్మరం చేయాలని ఆదేశించారు.నేరాలు నియంత్రణ,చోరీ సొత్తు రికవరీల్లో వేగం మరింత పెంచాలని,ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ఎవ్వరీని ఉపేక్షించవద్దన్నారు.జూదం,బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం దృష్టి సారించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్తుల అరెస్టు,దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జీషీటుకు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై రివ్యూ నిర్వహించారు.సేఫ్టీ అండ్ సెక్యూరిటీ దృష్టిలో పెట్టుకొని సీసి కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తూ సురక్షితమైన సమాజ నిర్మాణంలో భాగంగా స్వచ్ఛందంగా ప్రజల భాగస్వామ్యం కావాలని సూచించారు.అదేవిదంగా సిసి కెమెరాలను హైదరాబాద్ కామాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేసేవిధంగా పోలీస్ అధికారులు దృష్టి పెట్టాలని అదేశించారు.జిల్లాలో గంజాయి సరఫరా,వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని,మాదకద్రవ్యాల సరఫరా చేసే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.యువత డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని,డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.మిసింగ్ కేసుల్లో దర్పన్ యాప్ ద్వారా ఫొటోలు అప్లోడ్ చేయాలని సూచించారు.ఏదైనా కేసులో ముద్దాయి అరెస్ట్ అయితే ఫోటో,పూర్తి వివరాలు సి సి టి ఎన్ ఎస్ లో అప్లోడ్ చేయాలని అన్నారు.సమావేశంలో సిసిఆర్బి ఇన్స్పెక్టర్ స్వామి, ఎస్సై రవి,సత్య నారాయణ పాల్గొన్నారు.

## గుమ్మా కేశవరావు కుటుంబానికి పూర్వ స్నేహితులు చేయూత..



**తల్లాడ, ఆగస్టు 4 ( ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామానికి చెందిన గుమ్మా కేశవరావు ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న 1991_1992 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు సహాయ నిధి నుంచి వాళ్ల చిన్ననాటి స్నేహితుడు గుమ్మా కేశవరావుకు ఆర్థిక సాయం అందించారు. సోమవారం ఆయన దశదిన కర్మ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులకు 51,500 ఆర్థిక సహాయం అదించారు. ఈ కార్యక్రమంలో ఉల్లి ప్రభాకర్ రావు, మంచికంటి శ్రీనివాసరావు, దురిశాల బాబురావు, చిట్టెం నరసింహారావు, కంబాల హనుమంతరావు, దివ్యల శీను, వై ప్రసాదు, కొత్తపల్లి దానయ్య, రెంటపల్లి మరియన్న, ఇంజం నాగమణి, యలగందుల సురేష్, తూము వీరయ్య, చిన్ననాటి స్నేహితులు పాల్గొన్నారు.

## నున్నా జానకిరామయ్యకు నివాళులర్పించిన నల్లమోతు మోహన్ రావు, కొమ్మినేని వెంకటేశ్వర్లు..



**తల్లాడ, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని గోపాలపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు నున్నా జానకిరామయ్యకు గ్రామ మాజీ సర్పంచ్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు నల్లమోతు మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు కెవి నివాళులు అర్పించారు. సోమవారం ఆయన దశదిన కర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, అయినాల నరసింహారావు, సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య, నున్న శీను, పేరసాని నాగేశ్వరావు, తదితరులు ఉన్నారు.

# తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యకరం : ఎమ్మెల్యే రాగమయి




**సత్తుపల్లి ఆగస్టు04(ప్రజా జ్యోతి):** సత్తుపల్లి ఐసిడిఎస్ సెక్టర్ సిడిపిఓ మెహర్ ఉన్నీసా బేగం, సూపర్వైజర్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలను అయ్యగారి పేట, వెంగళరావు నగర్ కాలనీలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ముందుగా కాలనీలో తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాల ప్రారంభానికి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేసినారు. చిన్నారుల నడుమ చిన్నారులచే కేక్ కటింగ్ చేసి వారికి తినిపించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు మొదటి తారీకు నుండి 7వ తారీఖు వరకు నిర్వహించటం అభినందనీయమని, దీని ద్వారా చిన్నారులు గర్భిణీలు వాళ్ళ తీసుకునే ఆహారంపై అవగాహన ఏర్పడుతుందని అన్నారు. తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యకరమని, గర్భిణీగా ఉన్న స్త్రీలు మంచి ఆహారం తీసుకోవాలని, బాలింతల విషయంలో అనేక విషయాలను వారికి తెలియజేశారు. పౌష్టిక ఆహారం తీసుకుంటేనే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని అన్నారు. అంగన్వాడి సెంటర్లలో మంచి ఆహారం లభిస్తుందని,అన్ని విధాలుగా టీచర్లు చూసుకుంటున్నారని తెలియజేశారు. అనంతరం యువసేవ సమితి ఆధ్వర్యంలో 30 కుర్చీలను అంగన్వాడీ సెంటర్ కు ఆమె చేతుల మీదుగా అందజేశారు. ఇంత సేవ చేసినందుకు యువసేవ సమితి బాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, గఫార్, మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు,గోళ్ళ మూడి మధు, డి ఎన్ చారి, రామారావు, ఐసిడిఎస్ సిబ్బంది పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ ప్రసాద్, టీచర్లు కమల,రాధా,రామ్ తున్నీసా, స్వాతి రమాదేవి, హెచ్ వి విజయలక్ష్మి, ఏఎన్ఎం కృష్ణవేణి, కాంగ్రెస్ నాయకులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## రక్త పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించిన డాక్టర్ మట్టా



**సత్తుపల్లి ఆగస్టు04(ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో సాత్విక్ రక్త పరీక్ష కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు రోజురోజుకీ తమ ఉంటున్న ఊర్లోనే సేవలు మెరుగుపడుతున్నాయని, రక్త పరీక్ష కేంద్రం యజమాని వీసంపల్లి రాజేష్ కు అభినందనలు తెలియజేశారు. వ్యక్తిగతంగా తన కాళ్లపై తాను నిలబడటం ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రజలకు మరింత సేవలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. ఆయన వెంట దొడ్డ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పాకలపాటి శ్రీనివాసరావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి కాంగ్రెస్ నాయకులు,అభిమానులు ఉన్నారు.

## ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ మొబైల్ ల్యాబ్ వ్యాన్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక నేర పరిశోధనలో కీలకంగా ఉపయోగపడే ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ మొబైల్ ల్యాబ్ వ్యాన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు.నేరం జరిగిన ప్రదేశానికి వెళ్లి తక్షణమే పరీక్షలు నిర్వహించేందుకు వీలుగా ఈ వాహనం పూర్తి సదుపాయాలతో కూడిన మొబైల్ ల్యాబ్ గా పనిచేస్తుందని పోలీస్ కమిషనర్ అన్నారు.నేరం జరిగిన ప్రదేశానికి వెళ్లి,ఆయా ప్రదేశంలో లభించిన అన్ని రకాల సాక్ష్యాలను ఫింగర్ ప్రింట్స్,రక్తపు నమూనాలు,ఇతర ఆధారాలు సేకరించి,ప్రాథమిక విశ్లేషణలు చేసే ఈ వాహనం నేర పరిశోధనలో చాలా ముఖ్యమైనదని అన్నారు.కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, డాక్టర్ వి.నాగలక్ష్మి శాస్త్రీయ అధికారి కె.సుధాకర్ శాస్త్రీయ అధికారి కె.నరసింహ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ ఐ కామరాజు,శ్రీశైలం,సురేష్,నాగులుమీరా,పాల్గొన్నారు.

## తల్లిపాలు,అనుబంధ ఆహారం కొనసాగించాలి

- ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి




**కల్లూరు ఆగష్టు04(ప్రజా జ్యోతి):** బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలు అందించాలని, ఏడవ నెల ప్రారంభం నుంచి రెండు సంవత్సరాలు పూర్తయ్యే వరకు తల్లిపాలతో అనుబంధ ఆహారం తప్పనిసరిగా అందించాలని కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తూర్పు లోకవరం అంగన్వాడీ కేంద్రంలో టీచర్ లక్ష్మి ఆధ్వర్యంలో ర్యాలీ,గృహ సందర్శనలు నిర్వహించారు. అనంతరం గర్భిణీలు బాలింతలు తల్లులతో నిర్వహించిన సమావేశంలో సంధ్యారాణి మాట్లాడుతూ అన్నప్రాసన యొక్క ప్రాముఖ్యత వివరించారు. ఆరు నెలలు దాటిన పిల్లల ఎదుగుదలకు తల్లిపాలు మాత్రమే సరిపోవని బిడ్డకు రెండు సంవత్సరాలు పూర్తయ్యే వరకు తల్లిపాలు కొనసాగిస్తూ అనుబంధ ఆహారం అందించాలని సూచించారు . అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వినియోగించుకోవాలని సూచించారు. నవీకరించిన పాఠ్యప్రణాళికతో అంగన్వాడీ కేంద్రాల్లో విద్యాబోధన నిర్వహిస్తున్నామని అన్నారు. రెండు సంవత్సరాలు పూర్తయిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మరియమ్మ, తల్లులు రజనీ,శివ కుమారి, పూజిత తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా డబ్ల్యూ ఎఫ్ ఎస్ కె ఓ కరాటే పోటీలలో ఓవరాల్ ఛాంపియన్షిప్ గా నిలిచిన త్రివేణి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం నగరంలో ని ఎంబి గార్డెన్స్ ఇండోర్ స్టేడియంలో జరిగిన సౌత్ ఇండియా (WFSKO) డబ్ల్యూ ఎఫ్ ఎస్ కె ఓ కరాటే ఛాంపియన్షిప్ 2025 లో త్రివేణి పాఠశాలకు చెందిన తేజ వెపన్ కరాటే లో మొదటి స్థానం మోక్షిత్ర,విహాస్, కీర్తన లు ప్రథమ స్థానంలోనూ మహీధర్ విష్ణు లోకేష్ బెన్సన్ రాజు లు ద్వితీయ స్థానంలోనూ,యశస్విని,హర్షిత,చైత్రిక, జతిన్, శ్రీజయంత్,సత్య వర్ధన్ తృతీయ స్థానంలోనూ నిలిచారు. పోటీలలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు కర్క్యులర్ మరియు కోకర్క్యులర్ విషయాలలో తమ ప్రతిభ కనబరిచి ఎల్లప్పుడు ఉత్తమ ఫలితాలతో ఉన్నత స్థానంలో నిలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా మరియు కరాటే మాస్టర్ వీరన్న,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు మనందరిపై ఉండాలి : ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి ఆగస్టు04(ప్రజా జ్యోతి):** పట్టణ శివారులోని వెంగళరావు నగర్ కాలనీలో సోమవారం ముత్యాలమ్మ తల్లికి పూజలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఆలయ కమిటీ సభ్యులు ఆమెను సాదరంగా ఆహ్వానించి,ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినారు. పూజల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదానంలో ఆమె పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు మనందరిపై మెండుగా ఉండాలని, వర్షాలు మంచిగా కురవాలని,ప్రతి ఒక్కరూ అష్టైశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు,గొల్లమూడి మధు, గఫార్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఖమ్మం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. సోమవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ స్టేషన్ నిర్వహణ,పోలీసుల పనితీరు,సెక్టార్ అధికా రుల విచారణ నివేదికలు,సి సి టి ఎన్ ఎస్ అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు.పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు,డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం,సస్పెక్ట్ షీట్ లు, పెండింగ్ కేసులు పరిశీలిం చారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్ మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు. పాత నేరస్థుల నివాసా లను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

# నిర్విరామ సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- 13 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్









**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన అధికారులు, సిబ్బందికు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో జూలై నెలలో పదవి విరమణ పొందిన 13 మంది అధికారులు, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.డిపిఆర్ఓ కార్యాలయ డ్రైవర్ బి.నరసయ్య,ఇంటర్మీడియట్ విద్యా విభాగానికి సంబంధించి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస రావు,ప్రిన్సిపాల్,ఏ.వెంకటేశ్వర్లు,లైబ్రేరియన్ సత్యనారాయణ, హిస్టరీ జూనియర్ లెక్చరర్ పి.వి. నాగేందర్ రావు, హార్టికల్చర్, సెరీకల్చర్ విభాగం సూపరింటెండెంట్ ఎస్.విజయ కుమార్,వైద్యారోగ్య శాఖ సి.హెచ్.ఓ. డాక్టర్ కే సుధారాణి,ఎంపి హెచ్ఎస్ విజయ్,ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ అసిస్టెంట్ ఎస్.ఎల్లస్వామి, గిరిజన సంక్షేమ శాఖ లో సహాయ గిరిజన అభివృద్ధి అధికారి జహీరుద్దీన్,పంచాయతీరాజ్ శాఖ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కొణిజెర్ల తహసిల్దార్ కార్యాలయ సబార్డినేట్ రామచందర్, డి.ఆర్.డి.ఓ. లోని ఏ.పి.ఓ పద్మ పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పదవీ విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. 30 నుంచి 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు.వివిధ రంగాలలో దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.పదవి విరమణ పొందిన సిబ్బంది వారి అభిప్రాయాలను తెలియజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారినీ ఘనంగా సన్మానించారు.విధుల పట్ల నిబద్ధతతో బి.నర్సయ్య వ్యవహరించారు. జిల్లా పౌరసంబంధాల అధికారి గౌస్ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పదవీ విరమణ సన్మానం పొందిన అనంతరం జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో సిబ్బంది సమక్షంలో పదవీ విరమణ పొందిన డ్రైవర్ బి.నర్సయ్యను జిల్లా పౌరసంబంధాల అధికారి గౌస్,సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి మాట్లాడుతూ ఈ కార్యాలయ డ్రైవర్ బి. నర్సయ్య 1990 అక్టోబర్ 6న ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన నాటి నుండి నేటి వరకు అందరి మన్ననలు పొందుతూ,తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించారని, వారు అందించిన సేవలతో జిల్లాలో సమాచార సేకరణ, మంత్రుల పర్యటన, జిల్లా కలెక్టర్, విఐపిల పర్యటనను విజయవంతంగా నిర్వహించామని అన్నారు.పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐ.సి.ఎం.ఆర్. సెంట్రల్ విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ శిక్షణ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఐ.సి.ఎం.ఆర్. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సెంట్రల్ టీం సర్వేయర్లు విద్యార్థులు జిల్లాలో 60 రోజుల ఫీల్డ్ సర్వే కోసం ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రిపోర్ట్ చేయగా అసంక్రమిత వ్యాధుల నివారణ ప్రోగ్రాం అధికారి డా.రామారావు,కీటక జనిత వ్యాధుల నివారణ అధికారి డా.వెంకటరమణ సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు.60 రోజుల ఫీల్డ్ లెవల్ అవేర్‌నెస్ క్యాంపెయిన్‌లో భాగంగా సోమవారం స్ఫూర్తి కాన్ఫరెన్స్ హాలులో కమ్యూనిటీ సర్వేలో విద్యార్థులు ఎన్.సి.డి. నాన్ కమ్యూనికేబుల్ డిసీసెస్ లో హైపర్ టెన్షన్ హెచ్.టి.ఎన్ మధుమేహం డి.ఎం వ్యాధులకు సంబంధించి డా.స్వాతి, ప్రాజెక్ట్ సైంటిస్ట్,డాక్టర్ రోహిత్,గగ్రా ప్రాజెక్ట్ శాస్త్రవేత్త,శిక్షణ పొందిన ఈ ఇద్దరు రాష్ట్రస్థాయి శిక్షకులు సర్వేయర్లకు ఐ.సి.ఎం.ఆర్. సెంట్రల్ విద్యార్థులు శిక్షణ ఇచ్చారు. సర్వే ఆగస్టు 8 నుండి రెండు లేదా మూడు నెలల వరకుజిల్లాలో అసంక్రమిత వ్యాధులు ముఖ్యంగా హైపర్ టెన్షన్ మధుమేహ వ్యాధి గ్రస్థులు ప్రభుత్వం అందించిన వైద్యం పొందిన వారి నుండి సమాచారాన్ని సేకరిస్తారు.రోగుల వైద్య పొందిన తర్వాత వ్యాధి ప్రస్తుత పరిస్థితి,తీవ్రత, జీవన విధానం,మందుల వాడకం మొదలైన అంశాల మీద సర్వే నిర్వహించనున్నారు. సర్వే ఆక్షన్ ప్లాన్ ప్రకారం 2 లేదా 3 నెలల వరకు కొనసాగవచ్చు. జిల్లా నుండి ప్రాజెక్ట్ క్వాలిటీ సూపర్‌వైజర్ మాలతి పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయం చూపకుండా ఇండ్ల స్థలాలు లాక్కోవద్దు

- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,
- ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్
- రఘునాధపాలెం ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా

**రఘునాధపాలెం, ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని సర్వేనెంబర్ 218 పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో ప్రత్యామ్నాయని చూపకుండా స్థలాలను లాక్కోవద్దని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ లు అన్నారు. సోమవారం రఘునాథపాలెం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం)మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో 2007లో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన భూ పోరాటాల ఫలితంగా 2009లో ఖమ్మం నగరంలోని వేలాదిమది పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేశారని అన్నారు. తర్వాత కాలంలో పట్టాలు ఇచ్చినప్పటికీ స్థలాలు చూపించలేదని మరల అనేక పోరాటాలు నిర్వహించిన తర్వాత 2018లో లబ్ధిదారులను కుదించి 625 మందికి తిరిగి తెలంగాణ పట్టాలను మంజూరు చేసి స్థలాలను చూపించారని తెలిపారు. గత ప్రభుత్వంలో గృహలక్ష్మి పథకం కింద ఇండ్ల మంజూరు చేస్తామని చెప్పాటం వల్ల పేదలు ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని వారన్నారు. ఇప్పుడు ఈ స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో పేదల స్థలాన్ని తీసుకుని ప్రక్రియను చేపట్టిందని విమర్శించారు. అభివృద్ధి పేరుతో పేదలకు ప్రత్యామ్నాయం చూపకుండా ఇళ్ల స్థలాలను లాక్కోవద్దని వారన్నారు. ఈ సమస్య పైన జిల్లా మంత్రులు ఉన్నంత అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. అనంతరం తాసిల్దార్ శ్వేత కు వినతిపత్రం అందజేశారు. ప్రజలకు ప్రత్యేకమైన చూపేందుకు ప్రయత్నిస్తున్నామని,, సమస్యను ఉన్నంత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని తాసిల్దార్ శ్వేత తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకోటయ్య, రవి కుమారి, రాము, ఉపేందర్, నాగేశ్వరరావు, నిర్మల, కాశమ్మ, హైమావతి, భద్రమ్మ, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.





## మా భూమిని మాకు ఇప్పించండి

- దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- విలేకరుల సమావేశంలో బాధితుడు అలవాల కృష్ణయ్య




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక అన్నదమ్ములుగా ఉమ్మడిగా కొనుక్కున్న భూమిని సాగు చేసుకుంటున్న క్రమంలో తనకు తెలియకుండా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా దాడి చేసి చంపేందుకు ప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అలవాల కృష్ణయ్య కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవా రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అలవాల కృష్ణయ్య మాట్లాడారు. ఖ మ్మం జిల్లా, కల్లూరు మండలం, చెన్నూరు గ్రామానికి చెందిన అలవాల బసవయ్య, అలవాల కృష్ణయ్య అన్నాదమ్ములు. వీరు ఉమ్మడిగా భూమిని కొనుగోలుచేసి సాగు చేసుకుంటున్న క్రమంలో అలవాల బసవయ్య తమ్ముడు కృష్ణయ్య భూమిని తెలి యకుండా ఇతరులకు అమ్మినట్టు రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా తెలిసి అడిగినందుకు తనతో పాటు తన కూతుల్లపై దాడి చేశారని ఆరోపించాడు. ఈ విష యమై స్థానిక కల్లూరు పోలీసులకు ఫిర్యాదు చేసామన్నారు. తన కూతురు ఫిర్యాదు పై కేసు నమోదు చేసి తన ఫిర్యాదును పోలీసులు పట్టించుకోలేదని, ఖమ్మం పోలీస్ కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేశానని తెలిపాడు. తన భూమిని అక్రమ ఇతరులకు అమ్మి రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా తనను చంపేందుకు ప్లాన్ ప్రకారం దాడి చేసి చెయ్యి విరగ్గొట్టారని వారిపై కఠిన చర్యలు తీసుకొని తన భూమిని తనకు ఇప్పిం చాలని కృష్ణయ్య జిల్లా అధికారులను వేడుకున్నాడు. ఈ విలేకరుల సమావేశంలో కందిమల్ల రత్నకుమారి, బసవయ్య, అలవాల మణి, కందిమల్ల కృష్ణయ్య, గూడ బసవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఈ-ఆఫీస్ ద్వారా ఫైల్ మూమెంట్ జరగాలి
- జిల్లా రివ్యూ కమిటీ సమావేశాలకు నోట్స్ క్లుప్తంగా అందించాలి
- ప్రజావాణిలో అర్జీలు స్వీకరణ అనంతరం అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్








**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, పి.శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు,ఉపాధ్యక్షులు దొండపాటి రమేష్,టి. వెంకటేశ్వర్లు కొణిజర్ల మండలంతో పాటు వివిధ మండల గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందని, అట్టి పశువుల షెడ్లకు బిల్లులు చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వేంసూరు మండలం కల్లూరు గూడెం గ్రామ ప్రజలు తమ గ్రామంలోని ప్రజలకు పంచాయతీ కార్యదర్శి అందుబాటులో ఉండటం లేదని, తమ గ్రామంలో ఉన్న అనేక సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.వైరా మున్సిపాలిటీ 18వ వార్డుకు చెందిన రజియాబీ తమకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ కొణిజర్లకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొణిజెర్ల గ్రామానికి చెందిన సుంకర నరసింహారావు సర్వే నెంబర్ 271 లో అనుమతి లేకుండా వెంచర్ వేశారని, ఆ వెంచర్ వేయక ముందు అక్కడ నాగార్జున సాగర్ ప్రాజెక్టు మైనర్ పంట కాలువ ఉందని, అట్టి కాల్వను ఆక్రమించి వేసిన అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కొణిజర్లకు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.వైరా మండలం గోవిందా పురం గ్రామానికి చెందిన చల్లా వెంకట రమణ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పి.డీ.హౌసింగ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తిరుమ లాయ పాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన ఎం.మనోజ్ కుమార్ తను బి ఫార్మసీ పూర్తి చేసుకున్నానని,ఖమ్మం జిల్లాలోని ఏ ప్రాంతంలోనైనా ప్రభుత్వ ఆసుపత్రి నందు ఔట్ సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉపాధి కల్పించి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మంత్రుల పర్యటనకు జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. మంత్రుల పర్యటన సమయంలో సంబంధిత కార్యక్రమాల జిల్లా అధికారులు తమ వెంట శాఖకు సంబంధించిన నోట్స్ తో రావాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఈ–ఆఫీస్ ద్వారా ఆన్ లైన్ లో ఫైల్ మూమెంట్ జరగాలని కలెక్టర్ తెలిపారు. 48 గంటలలో పరిష్కరించి తిరిగి పంపనున్నట్లు,తన దగ్గర ఫైల్స్ పెండింగ్ ఉండవని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో తప్ప సాధారణ ఫైల్స్ మొత్తం ఈ–ఆఫీస్ లో ఉండాలని అన్నారు.ప్రతి బుధవారం సాయంత్రం 4.00 గంటలకు ఏదైనా ఫైల్స్ పై డిస్కషన్ ఉంటే వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ నిర్వహించే ప్రతి సమావేశానికి సంబంధించి మినట్స్ కాపీలను 24 గంటల్లో అందించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా రివ్యూ కమిటీ సమావేశాలకు అందించే నోట్స్ బ్రీఫ్ గా ఉండాలని,అనవసరమైన సమాచారం ఇవ్వవద్దని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ ఏ.పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా,కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీనివాసరావు,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నుంచి రాజకీయ మార్పు పునాది

- కాంగ్రెస్ బీఆర్ఎస్ పాలనలపై ప్రజల విరక్తి
- స్థానిక ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టనున్న ఖమ్మం
- బూత్ స్థాయిలో ప్రచారమే విజయ రహస్యం
- మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు,స్థానిక సంస్థల ఎన్నికల ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక తెలంగాణ రాజకీయ సమీకరణాల్లో ఇప్పుడు ఖమ్మం జిల్లా కేంద్రబిందువుగా మారింది. గతంలో ఎన్టీఆర్ కు అండగా నిలిచిన ఈ జిల్లా, ఇప్పుడు ప్రధాని మోదీకి నైతిక మద్దతు తెలుపుతోంది. రాజకీయంగా నిరాశకు గురైన ప్రజలు, ప్రభుత్వ విధానాలపై అసహనం వ్యక్తం చేస్తున్న యువత ఈసారి మార్పు కోసం ముందుకు వస్తున్నారనీ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, స్థానిక సంస్థల ఎన్నికల ఖమ్మం జిల్లా ఇంచార్జ్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి పేర్కొన్నారు.ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన 'మహా సంపర్క్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మీడియా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ జిల్లా గతంలో ఎన్టీఆర్ కు రాజకీయ బలం ఇచ్చింది. అదే ప్రజలు ఇప్పుడు ప్రధాని మోదీ నాయకత్వంలో బీజేపీకి శక్తిని ప్రసాదించబోతున్నారు. ఖమ్మం జిల్లాలో రాజకీయ వాతావరణం మారుతోంది. ప్రజలంతా మార్పు వైపు మొగ్గు చూపుతున్నారు. మేము బూత్ స్థాయిలో ప్రచారం నిర్వహించి, అభివృద్ధిని వివరించనున్నాం అన్నారు. అదెలా ఉండగా బీఆర్ఎస్ కుటుంబ కలహాలతో అలజడి. కాంగ్రెస్ ప్రభుత్వంలో శూన్యతే మిగిలింది. సమన్వయం లేక ప్రభుత్వం చీలిపోయినట్లయింది. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితి ఎంత దుర్భరమో ప్రజలు చూస్తున్నారని అన్నారు. యువతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు.ఖమ్మం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రతి బూత్ లో మహా సంపర్క్అభియాన్ సమావేశాలు నిర్వహించనున్నాం. మోది నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోంది. అదే అభివృద్ధిని రాష్ట్రంలోకి తీసుకురావడానికి బీజేపీని పట్టాలి,అన్నారు.బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో అత్యధిక విజయం సాధించడమే మా లక్ష్యం.గతంలో టీడీపీ వర్గాలు ఇప్పుడు బీజేపీలోకి వచ్చి పార్టీకోసం పని చేస్తున్నాయి.రాష్ట్రంలో ముగ్గురు మంత్రులు ఖమ్మం జిల్లాకు ఉన్నా అభివృద్ధి నిధులు రావడం లేదు.హాస్టళ్లలో విద్యార్థులకు కనీస వసతులు లేవు. ఇది పాలన వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనం అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి నేతలు దేవకీ వాసుదేవ రావు, ఇవి రమేష్, నున్న రవికుమార్,పుల్లారావు యాదవ్, దొంగల సత్యనారాయణ, నంబూరి రామలింగేశ్వరరావు, అల్లిక అంజయ్య, జ్వాలా నరసింహా రావు, గడిల నరేష్, ధనియాకుల వెంకటనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భీమా సొమ్ము 10 లక్షల రూపాయల చెక్కు నామినికు అందజేత

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 2087 మల్టీ పర్పస్ వర్కర్లకు పోస్టల్ గ్రూపు ప్రమాద బీమా కల్పన




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రమాదవశాత్తు మరణించిన మల్టీ పర్పస్ వర్కర్ కు సంబంధించిన భీమా సొమ్ము 10 లక్షల రూపాయల చెక్కును నామినికు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో మల్టీపర్పస్ వర్కర్ వీరస్వామి నామినికు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పది లక్షల రూపాయల భీమా చెక్కు అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో మల్టీ పర్పస్ వర్కర్లు గా పని చేస్తున్న 2087 మంది కార్మికులకు పోస్టల్ శాఖ ద్వారా ప్రమాద భీమా చేయించడం జరిగిందని, ఏప్రిల్ నెలలో ప్రమాదవశాత్తు మరణించిన మల్టీపర్పస్ వర్కర్ వీరస్వామి నామినీ జి. జమలమ్మకు నేడు ప్రమాద భీమా సొమ్ము 10 లక్షల రూపాయలు అందిస్తున్నామని అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్లకు ప్రమాద భీమా రెన్యువల్ సకాలంలో జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్షరైనా, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయంకృషితో ఎదగాలి

- సింగరేణి సిఐ, బి. తిరుపతిరెడ్డి





**కారేపల్లి,ఆగస్టు 4, ప్రజా జ్యోతి:** యువత స్వయంకృషితో ఎదగాలని సింగరేణి సిఐ బి.తిరుపతిరెడ్డి అన్నారు.సింగరేణి మండల కేంద్రంలోని తహసిల్దార్, ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ఆదివాసి గిరిజన యువకుడు కుంజా కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డెక్కన్ చాయ్ స్టాల్ ను సోమవారం సిఐ, బి. తిరుపతి రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా సిఐ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ యువతీ,యువకులు చదివిన చదువులకు ప్రభుత్వ ఉద్యోగాలు రావడం లేదని నిరాశకు గురికాకుండా బయట ప్రపంచంలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయనే విషయాన్ని గుర్తించి ఉపాధి అవకాలను చూసుకోవాలన్నారు. స్వయంకృషితో ఎదగాలి ప్రభుత్వ ఉద్యోగుల కోసం యువత ఎదురు చూడకుండా ఉన్న అవకాశాలను వినియోగించుకొని కష్టపడి ఉన్నత స్థాయికి ఎదిగి పలువురికి ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐని కుంజా కృష్ణ ప్రసాద్ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు.అంతకుముందు ప్రముఖ పురోహితుడు కొండపల్లి శ్రీనివాస శర్మ ప్రత్యేక ప్రారంభోత్సవ పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో చీమల మహేందర్,పులసం భద్రం, కుంజా వెంకటేశ్వర్లు,కుంజా భరత్, ఈసం ఫణిందర్,చీమల శైలు,కుంజా మానస, మోకాళ్ళ సతీష్,ముక్తి కోటేష్,ఈసాల ఛాయాదేవి,ఈసాల వెంకటేశ్వర్లు, పొదెం రామూర్తి,బొర్రా స్వామి,పొడుగు హరీష్,దుస్సా నరేష్ తదితరులు పాల్గొన్నారు.